# సర్పం

◆ చిత్తూరి కోటేశ్వరరావు, ఐ.పి.ఎస్. ◆

## అత్యంత గోపనీయము.............
## సబ్ ఏరియా కమాండర్ గది ముందు రెడ్ లైటు వెలుగుతోంది.

అంటే ఆ గదిలోకి ఎవ్వరూ వెళ్ళకూడదని అర్థం. అత్యంత అవసరమైన విషయము గురించి విచారించే సమయములో గానీ, ఆ రెడ్‌లైటు వెలుగుతుంది. గదిలోపల.

"కెప్టెన్ భాస్కర్ నన్ను వివాహం చేసుకొన్నారు". ఈ మధ్య కాలములో వారు నా ఇంటికి రావడములేదు. వివాహము చేసుకొన్నట్లుగా ఆధారాలు ఇవి. అని కొన్ని కాగితాలు కమాండింగ్ ఆఫీసరుకు ఇచ్చింది దేవికారాణి.

"మీరు ఇచ్చిన ఆధారాలు చట్టరీత్యా ఎంతవరకు అతనిపై చర్యతీసికొనేందుకు ఉపయోగపడతాయో, మరియు అతనిపై విచారణ జరిపి ఏ విషయమూ త్వరలో మీకు తెలియజేస్తాను" అని ఆమెకు నచ్చచెప్పి పంపించాడు.

"గుడ్‌మార్నింగ్ సర్" అంటూ కెప్టెన్ భాస్కర్ గదిలోకి ప్రవేశించాడు. కూర్చోమని చెప్పి దేవికారాణి ఇచ్చిన కాగితాలు భాస్కర్ ముందు పెట్టాడు కమాండింగ్ ఆఫీసరు. భాస్కర్ ఖిన్నుడయ్యాడు. దేవికారాణి ఇలా తెగించి తనపై అధికారికి తనపై ఈ విధంగా ఫిర్యాదు చేస్తుందని ఊహించలేదు. వెంటనే తేరుకున్నాడు. సర్ నాకు దేవికారాణికి పరిచయం ఉన్నమాట వాస్తవం. ఆ పరిచయం శారీరకంగా కూడ ఉన్నది. కానీ, ఆ సంబంధము చట్టరీత్యా ఎటువంటి నేరము కాదు. మా కలయికలో ఆమె కూడ భాగస్వామి. స్త్రీ పురుషులు ఇరువురి ఇష్టంపై కలసిన కలయిక చట్టరీత్యా నేరమని భారత శిక్షాస్మృతిలో ఎక్కడా లేదు. మా ఇద్దరి కలయికను వ్యతిరేకించవలసిన వ్యక్తులు ఇద్దరే. ఒకరు ఆమె భర్త. రెండవ వ్యక్తి నా భార్య కానీ దేవికారాణి. చట్టరీత్యా విడాకులు పొందిన వ్యక్తి. ఆమె ఇష్టపడింది. నా భార్య మీకుగానీ, మరెవ్వరికి గానీ ఎటువంటి రిపోర్టు ఇవ్వలేదు. ఇద్దరి వ్యక్తుల మధ్య సంబంధము ఆ ఇరువురికి ఇష్టముంటేనే సాగుతుంది. మా ఇద్దరికి ఉన్న సంబంధం కొనసాగటానికి దేవికారాణి విధించిన ఆంక్షలు. అవన్నీ వ్యక్తిగత విషయాలు. నేనొక్కడినే తప్పుచేసానని ఆవిడ చెప్పడము, మీరు విచారణ చేయడము అంత భావ్యముకాదు. అయినా మీరు పెద్దవారు కొంచెము ఓపికగా వింటే అన్ని విషయాలు సవివయంగా చెప్పుతాను.

నేను దేవికారాణిని మొట్టమొదటిసారిగా, స్థానిక క్లబ్బులో సంవత్సరము క్రిందట కలిసాను. తన ఆహ్వానంపై తనింటికి వెళ్ళాను. తాళికట్టిన భర్త విడాకులిచ్చాడని, సమాజము మోసగించింది అని, బంధువులు, కక్ష కట్టారని ప్రతి ఒక్కరు ఆటవస్తువుగా ఆడుకోవాలని చూస్తున్నారని రక్షణ లేకుండా పోయిందని విలవిల్లాడి ఏడ్చింది. త్రాగుడు డ్రగ్స్ అన్నీ అలవాటు అయ్యాయి అని, ఏదో చెప్పరాని భయం ఆవహించుకొందని తనతో స్నేహము చెయ్యమని కోరుకొంది. ఆమె అభ్యర్థన, అందము నన్ను చలింపజేసాయి. ఆమెతో పరిచయం పెంచుకొన్నాను. ఆ పరిచయం ఇలా జరుగుతుందని ఎన్నడూ అనుకోలేదు. ఆమెలో స్వార్థం పెరిగింది. సాధారణ సగటు స్త్రీగా ఆమె సంఘంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలి. అనేక ప్రయత్నాలు చెయ్యసాగింది. నాకు పెళ్ళి అయిందని, పిల్లలున్నారని ఆమెకు తెలియచెప్పాను. ఆమె గతం నాకు పూర్తిగా తెలియదు. కష్టాల్లో ఉందని ఆమెకు చేయూతనివ్వాలని అనుకొన్నాను. ఆమెలో వింతకోరిక, నన్ను పెళ్ళి చేసుకొమ్మని తెలియజేసింది. అది అసమంజసం అని తెలియజేసాను. వినలేదు. నిదానంగా తెలియచెప్పుదాము. కాలమే అన్నింటికి సమాధానము అని ఊరుకుంటే, రోజు రోజుకి ఆమె ఆగడాలు ఎక్కువగా అవుతుండేవి.

క్లబ్బు నుంచి మామూలుగా ఆమె కోరిక ప్రకారం ఆమెను ఇంటివద్ద వదిలి పెట్టడానికి బయలుదేరాను. ఆమె ఇంట్లోకి ఆహ్వానించింది. పెళ్ళి గురించి ప్రస్తావన తీసుకువచ్చింది. ఆ విషయం ఎత్తవద్దని ఇది వరకే చెప్పానని కఠినంగా చెప్పాను. ఉన్నట్టుండి బెడ్‌మీద నుంచి అమాంతంగా లేచింది. పిట్టగోడ మీదకు చేరి గోడదూకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. ఆమె పిల్లలు పనిమనుషులు ఒక్కసారిగా ఏడుపులు, పెడబొబ్బలు పెట్టారు. ఆమె పెద్ద కొడుకు పోలీసు స్టేషన్‌కు ఫోను చేశాడు. ఇంట్లో వున్న వారంతా ఆమె ఆత్మహత్య చేసుకోబోవడానికి నేనే కారణం అవుతానని బెదిరించారు. ఆమెను బలవంతంగా పిట్టగోడమీద నుంచి క్రిందపడకుండా ఆపి ఇంట్లోకి తీసుకువచ్చాను.

ఆమె అపస్మారక స్థితిలో వుంది. పోలీసులు వచ్చారు. అపస్మారక స్థితిలో వున్నామె వెంటనే పైకి లేచింది. మర్యాదగా నేను చెప్పింది చెయ్యి లేకుంటే పోలీసులకు చెబుతాను అని తన బీరువాలో వున్న కొన్ని కాగితాలను చేతికి ఇచ్చి సంతకం చేయమంది లేకుంటే నేను తన ఆత్మహత్య ప్రయత్నానికి బాధ్యుడనని పోలీసులకు చెబు




తాను. రేపు నీ జీవితం ఏమవుతుందో ఆలోచించు కో అని బెదిరించింది.

పోలీసులు ఏం జరిగింది అంటూ ప్రశ్నలతో వేధిస్తున్నారు. ఆ పరిస్థితి ఎలా విషమిస్తుందోనని ఇచ్చిన కాగితాలపై సంతకం వేశాను. ఆమె అందులో ఏమి వ్రాసిందో కూడా నేను చూడలేదు. నా పరిస్థితిపై నాకే అసహ్యం వేసింది.

పక్క ఇంటివారు ఆమెను గేలిచేస్తున్నారని పోలీసు వారికి చెప్పి తగిన చర్య తీసుకోమని చెప్పి పోలీసు వారిని పంపివేసింది. ఇక నీవు నా చేతిలో బంధీవి. నేను చెప్పినట్లుగా నీవు వినకపోతే ఈ కాగితాలు మీ బాస్ ముందు వుంటాయి అని దేవికారాణి విచిత్ర రీతులలో నన్ను బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టింది. నా పరిస్థితి ఎవరికి చెప్పుకోను. నేను చేసినది తప్పని ఎవ్వరైనా ఒక్క మాట అన్నారా? ఆమెతో శారీర సంబంధం ఒక్కటే నేను చేసిన అపరాధం కాని ఆ శారీరక సంబంధంలో ఆమె కూడా భాగస్వామియే. ఆమెను డ్రగ్స్ బారి నుంచి తప్పించాలనే ఉద్దేశ్యం తప్ప ఆమెను వేరేవిధంగా నేను ఎన్నడు వాడుకోలేదు. ఆమెలో స్వార్థం పెరిగి ఆమె రక్షణ కోసం నన్ను శాశ్వితంగా బానిసగా వుంచుకోవాలి అన్న ఉద్దేశ్యం, తపన, ఆమెలో రోజు రోజుకి ఎక్కువగా కన్పిస్తుండేవి. నేను ఎక్కడకు తప్పించుకుపోతానో అనే ఉద్దేశ్యముతో ఆవిడ ఆత్మహత్య ప్రయత్నం చేసుకోబోవడం అపస్మారక స్థితిలోనికి వెళ్ళక పోవడం అన్ని కట్టుకథలే. ఆవిడ నాపై ఉపయోగించిన విచిత్రపద్ధతులు చిత్రహింస, ఏ ఖైదీ కూడ అనుభవించి వుండడు. ఆమె బాధించే విధానానికి తట్టుకోలేక విశిగి వేసారి ఏది ఏమైనా అని తెగించి ఆమెకు దూరంగా వుంటూ మనశ్శాంతి పొందుతున్నాను. నా భార్యకు అన్ని విషయాలు తెలియజేశాను. నేను చెప్పిన విషయాలలో ఏదీ అసత్యం లేదు. మీరు విచారణ జరిపితే ఆవిడ గతం తెలుస్తుంది. నేను నా సంతకం ఏ పరిస్థితుల్లో వేయవలసి వచ్చిందో మీరు ఒక్కసారి ఊహించండి. ఎవరో కవి అన్నట్లు ''పగలంతా పెద్ద మనిషి రాత్రయితే ముసుగేసి దొరికాడా దొంగ లేకుంటే దొర'' అందరు చేస్తున్నారు. నేను ఒక్కడనే ఈ విపత్కర పరిస్థితిలో ఇరుకున్నాను.

మధ్య తరగతి కుటుంబంలో పుట్టి కట్నకానుకలు ఇప్పించలేక తల్లి దండ్రుల మాట జవదాటలేక ఓ ప్రైయివేటు కంపెనీలో గుమాస్తాగా పనిచేస్తున్న సత్యన్నారాయణను శాస్త్రోక్తంగా పెళ్ళి చేసుకొని అత్తవారి ఇంటిలో అడుగుపెట్టింది. అత్తగారి ప్రేమ ఒక్కటే ఆ ఇంట్లో దేవికారాణికి లభించిన పెన్నిధి. ఆ ఇంట్లో విలయతాండవం చేస్తున్న దరిద్రదేవతను అతి త్వరలో దేవికారాణి వరించింది. భర్త ఉదయం 7 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు 2,3 దుకాణాలలో పనిచేస్తుండేవాళ్ళు. అతనిపై దేవికారణి ఎన్నడూ కోపగించుకోలే

## ఉచితంగా నటిస్తాను



నటి 'లక్ష్మి' కూతురు 'ఐశ్వర్య' బొంబాయిలో అడుగు పెట్టి ఎలాగైనా తనను తాను నిరూపించుకోవాలన్న ధ్యేయంతో వుంది. రిషీకపూర్‌తో నటించేందుకు తెగ ఉబలాట పడుతోందట. "ఎవరైనా సరే రిషీకపూర్ ప్రక్కన నాకు పాత్రనిస్తే ఉచితంగా నటిస్తాను" అని చెప్పింది. అదే జరిగితే అంతకన్నా వింత ఉండదు. ఎందుకంటే ఆమె ఎత్తు 5.9 అతని ఎత్తు 5.4

దు. పైగా అతనంటే జాలి భర్తకు వేదోడుగా తనకున్న బి.ఏ. సర్టిఫికేటు ఏమైనా పనికి వస్తుందేమోనని ప్రక్క ఇంట్లో నివసిస్తున్న బ్యాంకు మేనేజరు కృష్ణమూర్తి గారిని కలిసింది. దేవికారాణి ఆంతర్యాన్ని గ్రహించిన కృష్ణమూర్తి గారి భార్య రూపిణి కృష్ణమూర్తిగారు ఏమి సహాయం చేయలేదు అని నిర్మొహమాటంగా చెప్పింది.

నిరాశగా వెనుదిరుగుతున్న దేవికారాణికి రూపిణి సలహా క్రొత్త ఆశలు చిగురించింది. స్త్రీ సునాయాసంగా ఏ విషయాన్నైనా సాధించాలంటే అందం, ధైర్యం, చొరవ కావాలి. నీ అందం ఎవ్వరికైనా మత్తెక్కిస్తుంది. మధ్యాహ్నం 2 గంటలకు ఇక్కడకు రా నీవే చూస్తావు అని ప్రేమతో ఆమె భుజాలు నిమిరింది రూపిణి.

అనాలోచితంగా దేవికారాణి 2 గంటలకు రూపిణి ఇంట్లో అడుగు పెట్టింది. అక్కడ ఉదయం వున్న ప్రశాంతత లేదు. ఓ పదిమంది ఆడవాళ్ళు కేరింతలు వేస్తూ ఒక్కరి మీద ఒక్కరు జోకులు వేసుకుంటూ పేకాటలో నిమజ్ఞులైయున్నారు. అక్కడవున్న అందర్ని పరిచయం చేసిన తర్వాత 'విమల' అనే ఆవిడ వేతిక్రింద కూర్చోమని కొంచెం అలవాటైన తర్వాత స్వంతంగా ఆడవచ్చునని చెప్పుతున్న రూపిణికి తనకేమీ పేకాట క్రొత్తకాదని తర్వాత డీల్‌లో కూర్చుంది దేవికారాణి. సాయంత్రం 6 గంటల వరకు ఆమె ఆదాయం షుమారు 15 వందల రూపాయలు. అంత డబ్బు ఈ మధ్య కాలంలో తను చూడలేదు. ఎక్కడికి వెళ్ళావని ఎవ్వరు తనని ప్రశ్నించలేదు.

అలసిపోయి వచ్చిన భర్తకు తాను చేసిన ఘనకార్యాన్ని విధానంగా తెలియజేసింది. భావగర్భంగా నవ్వి తను ఇవ్వలేని సౌఖ్యాన్ని ఈ విధంగా తీర్చుకుంటుంది అని ఊరుకున్నాడు. అలా మొదలైన పేకాట దేవికారాణి దైనందిక చర్యలో ప్రథమ కార్యక్రమంగా తయారైంది. కొన్ని గంటలు మాత్రమే ఆడుతున్న దేవికారాణికి ఇపుడు రాత్రింబవళ్ళు ఆడినా తనివితీరడంలేదు.

ఆ సమయంలో తనకు సతీష్ అనే వాణిజ్యవేత్తతో పరిచయం, అప్పుడప్పుడు దేవికారాణికి పేకాటలో ఓడిపోయినప్పుడు సతీష్ డబ్బులు ఇవ్వడమే కాకుండా ఆవిడను రోజూ ఇంటి నుండి పేకాట స్థలానికి తన కారులో తీసుకువెళ్తుండేవాడు. భర్త అసమర్ధత, తన శరీరంలో పొంగుతున్న కోరికలు దేవికారాణిని సతీష్‌కు దగ్గరగా చేశాయి. సతీష్ యొక్క ఆదరణను, అమాయకత్వాన్ని పూర్తిగా లొంగదీసుకొని సతీష్ ద్వారా అమితంగా డబ్బు సంపాదించింది. అనుకోని రీతిలో సతీష్, దేవికారాణి విడిపోయారు. కారణం ఎవ్వరికీ తెలియదు. దేవికారాణి నైతికంగా అప్పటికే రెండు మెట్లు దిగజారింది. మూడవమెట్టు దిగజారడం ఇంకా తేలికైంది, సతీష్‌ను వదలి ఆ పేకాట గ్రూపులో అమరేంద్ర అనే వ్యక్తితో పరిచయం పెంచుకుంది. అమరేంద్రవయస్సు సుమారు 50 సంవత్సరములు ఉంటాయి. అతనికి భార్యలేదు. ఒక్కడే కొడుకు అమెరికాలో ఉంటున్నాడు. నగరంలో తనకి 2,3 ఫ్లాట్స్ ఉన్నాయి. చాలా ఆస్తిపరుడు అమరేంద్రకున్న పిచ్చి వ్యామోహం పేకాట బహుశా దేవికారాణి అందం అతన్ని అంతకంటే కూడా పిచ్చి వ్యామోహంలో పడవేసింది. దాని పర్యవసానం దేవికారాణిని అమరేంద్ర మిత్రుల సమక్షంలో పెండ్లి చేసుకొన్నాడు. అప్పటికే తన భర్త సత్యనారాయణ కోర్టు ద్వారా తనకు విడాకులివ్వడం జరిగింది. ఇద్దరు పిల్లలతో దేవికారాణి తన కొత్త ఇంటికి బయలుదేరింది.

అక్కడితో ఆ కథ ముగియలేదు. అమరేంద్రకు అతి త్వరలో దేవికారాణి నిజస్వరూపం తెలిసింది. ఏ అందాన్నైతే ఆ వయస్సులో ఆరాధించాడో ఇప్పుడు ఆ అందం తన మెడకే చుట్టుకున్న కాలసర్పంలాగ ఉంది. అమరేంద్ర ఏ మాత్రం పురుషాధిక్యత చూపిస్తే అతన్ని పదిమందిలో అవమానం చేసి కసి తీర్చుకొంటుంది. అమెరికా నుంచి వచ్చే డబ్బు అంతా ఆమె విలాసాలకు సరిపోవడంలేదు. మిగిలిన ఇంకో ఫ్లాటు అమ్మకానికి పెట్టించింది. అమరేంద్ర పిచ్చివాడయ్యాడు. దేవికారాణి నైతికంగా మరొక మెట్టు దిగింది. అమరేంద్ర అంటే అసహ్యం అతని వృద్ధాప్యం ఆమె శారీరక వాంఛలు తీర్చలేకపోతుంది.

దేవికారాణి అందం ఆవిడ గుణగణాలు క్రమక్రమంగా అందరినోటపడ్డాయి. ఓ రాజకీయవేత్త తనతో పరిచయం పెంచుకోవాలని ఉబలాటపడుతున్నాడని తెలిసికొన్న దేవికారాణి ఆ నాయకునితో డైరెక్టుగా ఫోనులో మాట్లాడి ఇంటికి రప్పించింది. అమరేంద్రను తన అంకుల్ అని పరిచయం చేసి రాజకీయ నాయకునితో పేకాటయే కాకుండా మధ్యపానం కూడా మొదలుపెట్టింది. అమితంగా డబ్బు చేసుకొని ఆ రాజకీయ నాయకుని ద్వారా ఇంకొక పేరు ప్రఖ్యాతులు గాంచిన మరొక రాజకీయ నాయకునితో సంబంధం పెట్టుకోవాలని ఆశించి, ప్రయత్నం చేసింది. అదే ఆమె పతనానికి ప్రథమ మెట్టు.

అమరేంద్ర చేతిలోంచి తప్పించుకుపోయాడు. రాజకీయ నాయకుడు తన రాజకీయాన్ని ప్రదర్శించి ఒంటరిగా వస్తున్న దేవికారాణికి దేహ

● ● ●

**ఆమెతో శారీరక సంబంధం ఒక్కటే నేను చేసిన అపరాధం.**

● ● ●

శుద్ధి వేయించాడు. దేవికారాణి మాత్రం హాస్పిటల్‌లో తన కోసం వచ్చిన వారితో బాత్‌రూమ్‌లో పడితే దెబ్బలు తగిలాయని అని గర్వంగా చెప్పడం మొదలుపెట్టింది! అక్కడే కెప్టెన్ భాస్కర్ పరిచయం.

కెప్టెన్ భాస్కర్‌పై కక్ష సాధించడం కృతకృత్యురాలైయ్యానని లోలోన సంతోషపడసాగింది. ప్రతీకార వాంఛ మళ్ళీ మొదలైంది. తన ఆడ స్నేహితులు అట్టే దూరమైయ్యారు. తన మీద రకరకాల కథలు చెప్పుకుంటున్నారని విని పేరు పేరున అందరిని ఫోనులో పిలిచి తిట్టి ఆనందపడసాగింది.

సతీష్‌ని మళ్ళీ జీవితంలోకి ఆహ్వానించాలని నిర్ణయం చేసికొని ప్రయత్నాలు చేయసాగింది!

సతీష్‌లో ఎక్కడో ఆమెపై ఇంకా మమకారం ఉంది. ఆ కాస్త మమకారమే తిరిగి ఆమె దగ్గరకు వెళ్ళేటట్లు చేసింది. ఆమెతోపాటు సతీష్ కూడ త్రాగుతూ 24 గంటలు ఆమె చుట్టూ తిరుగుతూ ఆమె చెప్పిందిచేస్తూ ఆమెనుతిరిగి మామూలు వ్యక్తిగా మార్చాలని ప్రయత్నం చేస్తున్నాడు. దేవికారాణికి కావలసింది 24 గంటలు సతీష్ సాంగత్యం కాదు. సతీష్ తనకు శాశ్వతంగా భర్త కావాలి. జీవితంలో తను పోగొట్టుకున్నది తిరిగి సంపాదించుకోవాలి. ఈ ప్రయత్నంలో ఏమి చెయడానికైనా ఆమె సిద్ధంగా వుంది.

సతీష్ ఆమె మెడలో తాళికట్టి జీవితాంతం బానిసగా వుంటూ ఆమె చలాయించే అధికారాన్ని చేసే అవమానాలు భరించడానికి సిద్ధంగా లేడు. దేవికారాణి తను ఊహించిన దానికి వ్యతిరేకంగా జరగడంతో తట్టుకోలేకపోయింది. తన మెడలో తాళికట్టకపోతే అతన్ని అల్లరిపాలు చేస్తానని వ్యాపారం జరుగకుండా చూస్తానని శపథం చేసింది. ఆ రాత్రి ఇన్‌కంటాక్స్ వారి ద్వారా సతీష్ ఇంటిపై వ్యాపార సంస్థలపై దాడులు. అతని దగ్గర కొంత నల్లధనం దొరికింది.

## ●●● స్త్రీ ఏ విషయాన్నైనా సాధించాలంటే అందం, ధైర్యం, చొరవ కావాలి. ●●●

జరిగిన అవమానానికి తట్టుకోలేక దేవికారాణి ఇంటిలో అడుగుపెట్టాడు. అతన్ని చూసిన వెంటనే దేవికారాణి మత్తు దిగిపోయింది. అతను ఆమెకు ప్రాణాపాయము చేస్తాడేమోనని భయంతో తల్లడిల్లిపోయింది. సతీష్ రూపము ఆమెను మరింత భయపెట్టింది. ఒక్క ఉదుటన లేచి సతీష్ చేతులు పట్టుకొని నన్ను చంపవద్దని ప్రాధేయపడింది. ఛీ, ఛీ నిన్ను చంపడమా నిన్ను చంపడానికి కాదు కనీసం నిన్ను ముట్టుకొనటానికి కూడా నా మనస్సు అంగీకరించడం లేదు. నీలో మానవత్వం పూర్తిగా నశించింది. నరరూప రాక్షసిగా ప్రవర్తిస్తున్నావు. నీ గురించి ఈ సమాజం ఏమనుకొంటుందో ఒక్కసారి ఆలోచించు?' నీకు సమాజం ఎన్ని బిరుదులను ఇచ్చిందో తెలుసుకొన్నావా? ''పచ్చి వ్యభిచారియని'' సంసారాలు కూలదోసే నరరూప రాక్షసివని'' అంటున్నారు. నీవు ఒక పామువి. ఎంతో మందిని కాటువేయాలని ప్రయత్నము చేసావు. చక్కని సంసారాన్ని నాశనము చేసుకున్నావు. నీవు ఒక్కదానివే నా జీవితంలో ఓడిపోయింది? నీవేనా! డబ్బు లేకుండా వున్న దానివి? ఎంతమంది స్త్రీలు ఉన్నదానితో తృప్తిపడడంలేదు. నీ ఆశకు అంతులేదు. నీ కోర్కెల్లో న్యాయం లేదు. పవిత్రమైన పెళ్ళి అనే బంధాన్ని తెంచుకున్నావు. తిరిగి అదే బంధం కోసం పరుగెత్తుకున్నావు. పెండ్లి పవిత్రమైంది. ఆ పవిత్ర కార్యాన్ని అపవిత్రము చేసావు. నీతో స్నేహం చేసి నీ కోరిక ప్రకారం భర్తలుగా చలామణి అయిన ఏ ఒక్క వ్యక్తి అయినా నీ కాటుపడకుండా తప్పించుకొన్నాడా.

నీవు ఆర్థిక స్వాతంత్ర్యం కావాలని, స్వేచ్ఛా విహంగములా ఎగిరి పోవాలని, నైతిక విలువలను పక్కకు పెట్టి పేకాట, వ్యభిచారం, త్రాగడం, మందులు మింగడం కోరుకున్నావు. నీలో తప్పు చేశానన్న భయం ఎక్కువైంది.

ఇప్పటికైనా నీవు నీ పిల్లల కోసం నీ జీవిత విధానాన్ని మార్చుకో, నన్ను ఇంతకన్నా ఎక్కువగా నష్టపరచలేవు. బాధించలేవు. ఇంక ఎవ్వరు కూడా తెలిసి నీ దగ్గరకు రారు! అని తను చెప్పవలసిన విషయాలు సూటిగా తన హృదయాన్ని తాకేటట్టు చెప్పి వెళ్ళిపోయాడు.

తను దేని కోసం ఇంట్లో నుంచి బయటకు వచ్చిందో దానిని సాధించలేక ఓడిపోయింది. భర్త ఛీ కొట్టాడు. పిల్లలు అసహ్యించుకొంటున్నారు. తనకు మిగిలింది ఏమిటి? డబ్బా! శారీరక సుఖమా! కీర్తి ప్రతిష్టలా డబ్బుకు లోటులేదు. శరీరం పూర్తిగా కుళ్ళిపోయింది. కీర్తి ప్రతిష్టలు తక్కువేమి కాలేదు. ''హై క్లాస్ సొసైటి బిచ్'' అన్న బిరుదు లభించింది. ఇదియేనా తను వాంఛించింది ఆ ప్రశ్నలకు సమాధానం లేదు.

కరుడు గట్టిన కాలసర్పం కదలలేని స్థితిలో పుట్టలోనే అవసాన దశలో వుండిపోయినట్లు దేవికారాణి కూడా అన్నింటిని వదులుకొని మరణం కోసం రోజులు లెక్కపెడుతోంది. ●



## దటీజ్ సుమన్

ఈ మధ్య నమరం 1993 చిత్రం షూటింగ్‌లో ఆక్సిడెంట్ అయిన విషయం అందరికీ తెలుసు. ఆ సమయంలో యూనిట్ సభ్యులంతా హీరోయిన్ 'రోజా' చుట్టు మూగి ఆమెకేమయ్యిందోనని విచారించటం మొదలు పెట్టారు. కానీ విలన్ పాత్రధారి 'అచ్యుతరెడ్డి'కి గాయాలయ్యి, రక్తం రాకుతుండటం సుమన్ గమనించి వెంటనే తానే డ్రైవ్ చేస్తూ ఆసుపత్రికి తీసుకెళ్ళాడట. రియల్ హీరోయిజం అంటే అదే మరి!